

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం 5-1-2026 పేజీలు : 14

## పెరుగుతున్న ఆయిల్ పామ్

# సాగు విస్తీర్ణం

-ప్రభుత్వ మద్దతుతో ఆసక్తి చూపుతున్న రైతులు

-ప్రకృతి విపత్తులు, వన్యప్రాణుల ఇబ్బందులు ఉండవు

-మొక్కల సక్రమ నిర్వహణతో ముప్పై ఐదు ఏండ్లపాటు ఆదాయం

-అంతర పంటల సాగుకు అనుకూలం

8 లో..

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి - 04 (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెరుగుతున్నది. ప్రభుత్వ మద్దతుతో పంట వేసేందుకు రైతాంగం ఆసక్తి చూపుతున్నది. అంతర పంటల సాగుకు ఎంతో అనుకూలంగా ఉంటుంది. మొక్కల సక్రమ నిర్వహణతో ముప్పై ఐదుపాటు ఆదాయం పొందే అవకాశం ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి విపత్తులు, వన్యప్రాణుల ఇబ్బందులు లేకపోవడం రైతులకు కలిసి వస్తుంది. నాలుగో ఏడాది నుంచి ప్రతి నెలా పంట దిగుబడి.. రాబడి చేతికి అందుతుంది.అత్యధిక దిగుబడిని ఇచ్చే నూనె గింజల పంటలో ఆయిల్ పామ్ పంట కూడా ఒకటి. దేశంలో వంటలో ఉపయోగించే నూనెలో పామ్ ఆయిల్ వినియోగం ఎక్కువగానే ఉంటుంది. ఇంతగా డిమాండ్ ఉన్నా మన దేశంలో ఈ పంట సాగు బాగా తక్కువ స్థాయిలో ఉంది.

## అభివృద్ధి ధ్యేయం

# సంక్షమమే లక్ష్యం

సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు రూ.1 కోటితో బీటీ రోడ్డు

- నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు

రైతు సంక్షమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

4 లో..



## రామగుండం ఎన్టీపీసీ స్టేడియంలో

# టిఉ20 లీగ్ సందడి

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లీగ్‌కు హాజరైన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ

గ్రామీణ క్రీడాకారుల ప్రతిభే లక్ష్యం




ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి) జనవరి 4 : రామగుండం ఎన్టీపీసీ మహాత్మా గాంధీ స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కాకా వెంకట స్వామి మెమోరియల్ టిఉ20 లీగ్ పోటీలకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణకు ఎన్టీపీసీ ఈడీ చందన్ కుమార్ సమంత, అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.లీగ్‌లో నల్గొండ జిల్లాకు చెందిన...

మిగతా 9లో...

## ఎల్వోసి మంజూరు చేపించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ జనవరి, 4: ప్రజాజ్యోతిః** వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన,చిన్నారి, శ్రీరాముల రిషిక కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో


GOVERNMENT OF TELANGANA

Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.48/CMRF-LOC/2026, Dated:02-01-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R) towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:31-12-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Sriramula Rishika, C/O RAJU, H.NO 4-16 , DHARMARAM, RAJANNA SIRCILLA to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.5,00,000 (Rupees Five Lakh Only) to undergo Refractry Epilepsy.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment and thereafter furnish the bills for reimbursment of actual expenditure or above assured amount, whichever is less.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
SRI SRINIVAS AADI
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Copy to:

చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 5లక్షల రూపాయలు,ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు..కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అమెరికా దురాక్రమణ చర్యను తిప్పికొట్టాలి

### చమురు కోసమే మదురో నిర్బంధం-వెనెజువెలా సార్వభౌమాధికారంపై బహిరంగ దాడి

**డా. మార్షల్ దుర్గం నగేష్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), జనవరి 04 :** వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం అక్రమంగా నిర్బంధించడం అంతర్జాతీయ చట్టాలకు పూర్తిగా విరుద్ధమని, ఇది ఒక స్వతంత్ర దేశ సార్వభౌమాధికారంపై జరిగిన బహిరంగ దురాక్రమణేనని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్ ఆదివారం ఒక ప్రకటనలో తీవ్రంగా మండిపడ్డారు.డ్రగ్స్ రవాణా పేరిట మదురోపై అమెరికా చేస్తున్న ఆరోపణలు నాటకమేనని, అసలు లక్ష్యం వెనెజువెలాలో ఉన్న అపారమైన చమురు, సహజ వాయువు, బంగారం వంటి సహజ వనరుల దోపిడీయేనని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలు కలిగిన దేశాల్లో వెనెజువెలా ఒకటిగా ఉండటం అమెరికా కన్ను పడటానికి ప్రధాన కారణమని విమర్శించారు.**చమురు దోపిడీ కోసమే కుట్రః**సుమారు 303 బిలియన్ బ్యారెల్ల చమురు నిల్వలు ఉన్న వెనెజువెలాను తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలన్నదే అమెరికా వ్యూహమని డా. మార్షల్ ఆరోపించారు. వామపక్ష భావజాలం కలిగిన మదురోను గద్దె దించి, అమెరికాకు విధేయమైన కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే ట్రంప్ ప్రభుత్వ లక్ష్యమని విమర్శించారు.గతంలో హ్యూగో చావెజ్ చమురు కంపెనీలను జాతీయీకరించిన నాటినుంచే అమెరికా వెనెజువెలాపై కక్షగట్టిందని, ఆ కక్షను తీర్చుకునేందుకే నేడు మదురోను అక్రమంగా నిర్బంధించిందని తెలిపారు.**సామ్రాజ్యవాద అహంకారానికి పరాకాష్టః**వెనెజువెలా పాలకుడిని తామే నిర్ణయిస్తామంటూ అమెరికా నేతలు చేస్తున్న ప్రకటనలు వారి సామ్రాజ్యవాద అహంకారానికి పరాకాష్టగా అభివర్ణించారు. "న్యాయబద్ధమైన ప్రభుత్వం ఏర్పడే వరకు తామే పాలిస్తాం" అనే వ్యాఖ్యలు వలస పాలన మనస్తత్వాన్ని బయటపెడుతున్నాయని డా. మార్షల్ దుర్గం నగేష్ విమర్శించారు.ఇది కేవలం వెనెజువెలాపై దాడి మాత్రమే కాదని, ప్రపంచ ప్రజాస్వామ్య శక్తులన్నింటికీ హెచ్చరికగా పరిగణించాలని ఆయన అన్నారు.**సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం అవసరంః**సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా వెనెజువెలా ప్రజలు సాగిస్తున్న పోరాటానికి సమతా సైనిక దళ్ సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తున్నట్లు డా. మార్షల్ తెలిపారు. వెంటనే అమెరికా సైన్యం నికోలస్ మదురోను విడుదల చేసి, వెనెజువెలా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం నిలిపివేసి అక్కడి నుంచి వెనుదిరగాలని డిమాండ్ చేశారు.ప్రపంచంలోని ప్రజాస్వామ్యవాదులు, ప్రగతిశీల శక్తులు అన్నీ ఐక్యంగా ఈ సామ్రాజ్యవాద దురాక్రమణకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

## నాగేపల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ వంశీకృష్ణ



**రామగిరి, జనవరి 04 (ప్రజాజ్యోతి) :** మంథని నియోజకవర్గం రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో నూతన సంవత్సర దినాన చోటుచేసుకున్న తండ్రీఉకొడుకుల వరుస మృతులు గ్రామాన్ని శోకసంద్రంలో ముంచెత్తాయి. ఒకే కుటుంబంలో ఒకే రోజున ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో గ్రామమంతా తీవ్ర విషాద వాతావరణం నెలకొంది. ముందుగా అనారోగ్యంతో తండ్రి ఎరుకల రాజేశం మృతి చెందగా, ఆ విషాదం ఇంకా తీరకముందే అదే రోజు కొడుకు ఎరుకల శ్రీకాంత్ ఆకస్మిక గుండెపోటుతో కన్నుమూయడం కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులను కన్నీళ్ల పర్యంతం చేసింది. ఈ హృదయ విదారక సంఘటనకు సంబంధించిన సమాచారం అందుకున్న పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ఆదివారం నాగేపల్లి గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చుతూ, తండ్రీఉకొడుకుల ఆకస్మిక మృతి తీరని లోటని పేర్కొన్న ఆయన, ఈ దుర్ఘటన పట్ల తన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు ఒక కుటుంబాన్ని మాత్రమే కాదు, సమాజాన్ని మొత్తం కలచివేస్తాయని ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు. బాధిత కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక, మానసిక పరిస్థితులను ఎంపీ వివరంగా తెలుసుకుని, ప్రభుత్వం తరఫున అందాల్సిన అన్ని రకాల సహాయంపై సంబంధిత అధికారులతో మాట్లాడతామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షమ పథకాలు, ఆర్థిక సాయం, అవసరమైన సహకారం వెంటనే అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కుటుంబానికి అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండబోదని ఆయన తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

### 100 మంది కార్యకర్తలతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన సింగం ప్రసాద్

### కండువా కప్పిన చల్మెడ లక్ష్మ నరసింహారావు



**కోనరావుపేట: జనవరి.04(ప్రజాజ్యోతి):** కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు, ఎన్నారై సింగం ప్రసాద్ దాదాపు 100 మందితో కలిసి ఆదివారం మల్కపేట గ్రామంలోని చల్మెడ నివాసంలో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జి చల్మెడ లక్ష్మనరసింహారావు సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన సింగం ప్రసాద్ మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే బిఆర్ఎస్ అని... మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమని కెసిఆర్ కేటీఆర్ సారధ్యంలో వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మనరసింహారావు తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యపడుతుందని విశ్వసించి... పార్టీలోకి చేరానని తెలిపారు. వారి వెంట ఆయనతోపాటు 100 మంది కార్యకర్తలు పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీ పటిష్టత్వానికి తమ వంతు కృషి చేస్తామని, రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ సత్తా చాటుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు పాల్గొన్నారు.

## పులిచేరుకుంటా మైసమ్మ గుడి కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక



**ముస్తాబాద్, జనవరి 4( ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ మండలం పులిచేరుకుంటా గ్రామంలోని శ్రీ మైసమ్మ గుడి కమిటీ నూతన కార్యవర్గం ఎన్నికలు విజయవంతంగా నిర్వహించబడినాయి. ఈ ఎన్నికల్లో గుడి కమిటీ అధ్యక్షులుగా తాళ్ల మల్లారెడ్డి , వైస్ చైర్మన్‌గా శీల మల్లేశం , రైటర్‌గా బద్దిపడిగా నందు, క్యాషియర్‌గా వేముల ఆంజనేయులు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా శీల ప్రశాంత్ , మల్లారపు ప్రశాంత్ ఎన్నుకోబడ్డారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ గెలుపుకు సహకరించిన కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో శ్రీ మైసమ్మ గుడి అభివృద్ధికి, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు సమిష్టిగా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

## రాచర్ల తిమ్మాపూర్ లో నూతన మోటార్ పంప్ సెట్ బిగింపు

**ఎల్లారెడ్డిపేట జనవరి 4( ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో గత ఆరు నెలల నుంచి మోటార్లు కాలిపోయి చెడిపోయిన నీటి కొరత తో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందిని గుర్తించి పాత గ్రామపంచాయతీ వాడలోని నూతన మోటార్ ను బిగించి నీటి సరఫరా పునరుద్ధరించినట్టు గ్రామ సర్పంచి అందే సుభాష్ ఉప సర్పంచ్ జజ్జరి దేవేందర్ వార్డు సభ్యులు కొండ ప్రశాంత్ గ్రామస్తులు అనిల్ కుమార్ ,గుండ్లరాజు ,జిల్లాల అనిల్, కొండ సాయి కుమార్ గౌడ్ ,మామిండ్ల నవీన్ పాల్గొన్నారు.



## పల్లిమక్త గ్రామంలో చిన్నారి మృతి

**కొనరావుపేట: జనవరి.04(ప్రజాజ్యోతి):**నిమోనియా వ్యాధితో చిన్నారి మృతి,కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో జాగిరి అనిల్-సుస్మిత గౌడ్ దంపతులకు ఇద్దరు కూతుర్లు,ఒక కుమారుడు (8 నెలలు ). 5 నెలల క్రితం తన కుమారుడైన జాగిరి వేదాంత్ గౌడ్ నిమోనియా వ్యాధితో బాధపడుతున్న సమయంలో సిరిసిల్ల లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన తక్కువ కాకపోవడంతో,మంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లో నిలోఫర్ హాస్పిటల్ కి నెల రోజుల క్రితం వెళ్లారు. నెల రోజులుగా చికిత్స పొందుతున్న పసిబాబు పరిస్థితి విషమించడంతో శనివారం ఉదయం 11:00 గంటలకు మృతి చెందాడువిషయంతెలుసుకున్నగ్రామస్థులుకన్నీరుమున్నీరయ్యారు.గ్రావ ్రమంత శోకసంద్రంలో మునిగిపోయింది.



## ఆర్ ఎం పీ, పి ఎం పి నూతన కార్యవర్గం







**తిమ్మాపూర్, జనవరి 4 (ప్రజాజ్యోతి):**తిమ్మాపూర్ మండలం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నకున్నారు.అధ్యక్షని గా కళ్లెం రాజేశ్వర్ రెడ్డి,ప్రధానకార్యదర్శిగాపంకెర్లశ్రీనివాస్‌యాదవ్,కోశాధికారిగాచెన్నబోం ుునరవి,గౌరవాధ్యక్షులుగాకొండస్వామి,ఎథిక్స్‌కమిటీ చైర్మన్‌బండారుపల్లి లక్ష్మణ్,ఉపాధ్యక్షులుగా బోజ్జ ఎల్లయ్య, కొండా శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ గా రోడ్డ అజయ్, పల్లె తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా విరంగి శంకర్, కాల్వ సంపత్,చీఫ్ అడ్వైజర్, శ్రీరాముల జనార్ధన్ ఎండి షాబీర్, కార్యవర్గ సభ్యులుగా బింగి శంకర్ ,పాశం నరసింహారెడ్డి,నీలం బాలరాజు ,కొండబత్తిని అనిల్ కుమార్, మోదంపల్లి వెంకటస్వామి, బొజ్జ సంపత్ లు ఎన్నికయ్యారు.

## బొమ్మకల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**కరీంనగర్ టౌన్, జనవరి 4( ప్రజాజ్యోతి):**

భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ అజయ్ ఆధ్వర్యంలో హంస హస్పిటల్స్ , గుడ్ లైఫ్ హస్పిటల్స్ కరీంనగర్ వారి సహకారంతో ఆదివారం రోజున బొమ్మ కల్ లోని కృష్ణానగర్ జెండా గడ్డ వద్ద చేపట్టిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఇట్టి వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున స్థానిక డివిజన్ ప్రజలు తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ముఖ్యంగా వైద్య శిబిరంలో కంటి, దంత,రక్తపరీక్షలు, బీపీ,షుగర్ పరీక్షలను ఉచితంగా చేపట్టి, అవసరమైన మందులను అందించారు. . ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్,ఈస్ట్ జోన్ అధ్యక్షులు అవుదుర్తి శ్రీనివాస్, జిల్లా నాయకులు ఎలగందుల నందకుమార్ రైల్వే బోర్డు సభ్యులు పాశం తిరుపతి, మాసం గణేశ్,గాలిపల్లి నారాయణ పెద్ది లక్ష్మణ్, శ్రీరాముల శ్రీకాంత్,అరుణ్ శివాలయం, చింతల సతీష్,గంగారపు వంశీ తోడేంగల హరీష్, కాంపెల్లి నందు, గెల్లు అనిల్, జగజీవన్, శివాజీ మరియు 34 వ ,6వ డివిజన్ నాయకులు ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా జిల్లా స్థాయి సబ్‌జూనియర్స్ ఖోఖో ఎంపిక పోటీలు

**-నాయకత్వ లక్షణాలు పెంపొందించే క్రీడలు -క్రీడా రంగంలోనూ ఉజ్వల భవిష్యత్**

**- జిల్లా ఖోఖో అసోసియేషన్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 4 :** పెద్దపల్లి జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సబ్‌జూనియర్స్ ఖోఖో ఎంపిక పోటీలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి మండలం నిమ్మనపల్లిలోని పల్లవి పాఠశాల ప్రాంగణంలో పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి సహకారంతో ఈ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ శారీరక విద్యాధికారి కృష్ణయ్య, జిల్లా ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి వేల్పుల కుమార్, పేట అధ్యక్షులు వేల్పుల సురేందర్, పాఠశాల ప్రిన్సిపాల్ జరీనా ఖాన్ హాజరయ్యారు. వారు క్రీడా జ్యోతి ప్రజ్వలన చేసి, ఒలింపిక్ పతాకాన్ని ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిస్తే ఉజ్వల భవిష్యత్ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతిభ గల క్రీడాకారులు నిరంతర సాధనతో ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలను క్రీడా రంగంలో ప్రోత్సహించాలని సూచించారు.జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు.ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి సుమారు 250 మంది సబ్‌జూనియర్ క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు పాఠశాల యాజమాన్యం భోజన వసతి కల్పించింది. న్యాయనిర్ణేతలు పోటీలను పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించడంతో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.క్రీడా ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. జిల్లా స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి మరింత పెరుగుతుందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఖోఖో యు ఇండియా క్రీడాకారుడు గెల్లు మధుకర్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు షఫీ, సంధ్య, భాస్కర్, పాఠశాల ఇన్‌చార్జ్ శ్వేత, సరిత, ఉమాదేవి, అనిల్, శ్రీనివాస్, ఇమ్రాన్, అశోక్, తిరుపతి, సీనియర్ క్రీడాకారులు, విద్యార్థినీ-విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపద మిత్ర ట్రైనింగ్ కు యువశక్తి యూత్ సభ్యులు ఎంపిక

**దేశసేవకు సన్నద్ధం యువకులు**




**ధర్మారం,జనవరి4(ప్రజాజ్యోతి న్యూస్):** మై భారత్ పెద్దపల్లి ఆధ్వర్యంలో ధర్మారం మండలం పత్తిపాక గ్రామానికి చెందిన యువశక్తి యూత్ సభ్యులు ఆపద మిత్ర ట్రైనింగ్ కు ఎంపికయ్యారు.వారు జనవరి5వ తేదీ 2026 నుండి జనవరి 11వ తేదీ 2026 వరకు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ మేనేజ్మెంట్ ఇన్స్టిట్యూట్‌లో జరగనుంది.ఎంపికైన వారిలో ముప్పిడి ఆదర్శ్,మహమ్మద్ ఇర్ఫాన్,బైరి రాహుల్,వేగోలం రిషి,పుట్టా కళ్యాణ్,రేషవేణి సిద్ధార్థ్,రేషవేణి రాకేష్,మనోజ్ ఎనిమిది మంది యువకులు ఈ శిక్షణకు ఎంపికవడం పట్ల యువకులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం హైడ్రా డిపార్ట్‌మెంట్ ద్వారా నిర్వహించబడే ఈ శిక్షణ కార్యక్రమం ఏడు రోజులు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ మేనేజ్మెంట్ ఇన్స్టిట్యూట్‌లో జరగనుంది. దేశంలో ఎక్కడైనా విపత్తులు సంభవించినప్పుడు, ముఖ్యంగా వరదలు అగ్ని ప్రమాదాలు వంటి సమయాల్లో యువత ముందుకు వచ్చి సహాయక చర్యల్లో పాల్గొనేలా సిద్ధం చేయడమే ఈ శిక్షణ యొక్క ముఖ్య లక్ష్యం.ఈ శిక్షణ ద్వారా ఎంపికైన యువకులు దేశానికి సేవ చేసే అవకాశం పొందనున్నారు.ఈ విధంగా యువశక్తి యూత్ సభ్యులు ఆపద మిత్ర శిక్షణకు ఎంపిక కావడం పట్ల యువశక్తి యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు మహేష్ పత్తిపాక గ్రామ సర్పంచ్, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఇది యువతకు గర్వకారణమని స్థానికులు అభినందిస్తున్నారు.

## కోవర్ట్ తో ప్రాణాలతో బయటపడి కాగాతో జనంలోకి మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకణాల రాజిరెడ్డి



**కాల్వశ్రీరాంపూర్ జనవరి 4 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. కిష్టంపేట్ గ్రామానికి చెందిన. మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు. కంకణాల రాజిరెడ్డి. గతంలో మావోయిస్టు పార్టీ కోవర్ట్ కాల్పుల్లో ప్రాణాలతోబయటపడి. కేంద్రం విధించిన కాగాతో జనజీవన స్రవంతిలోకి తెలంగాణ డిజిపి శశిధర్ రెడ్డి ముందు శనివారం రోజున లొంగిపోయాడు. మావోయిస్టు నేత రాజిరెడ్డి గత 30 సంవత్సరాల క్రితంతన స్వగ్రామమైన ఊరు ప్రక్కనే దళంతోసేద తీర్చుండగా ఆయన దళంలో ఉన్న అదే గ్రామానికి చెందిన పల్లెర్ల తిరుమలేష్ కోవర్టుగా మారి దళంపై కాల్పులు జరిపి మూడు తుపాకులతో పరారై పోలీసులకు లొంగిపోయాడు. కోవర్ట్ తిరుమలేష్ కాల్పుల్లో లో బ్రతికాడు ఆ రోజుల్లో ఆ సంఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. ఇప్పుడు రాజిరెడ్డి లొంగిపోవడంతో గత సంఘటనను స్వగ్రామమైన కిష్టంపేట ప్రజలతో పాటు మండలంలో పాత సంఘటనను నెమరు వేసుకుంటున్నారు. ఆయన రొంగి పోయిన విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులతోపాటు కుటుంబీకు లు. పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# అభివృద్ధి ధ్యేయం- సంక్షమమే లక్ష్యం

## సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు రూ.1 కోటితో బీటీ రోడ్డు-నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు

## రైతు సంక్షమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 4, ( ప్రజాజ్యోతి),:** ప్రజల సంక్షమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని, అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. ఆదివారం పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో సమ్మక్క సారలమ్మల గద్దెల వరకు రూ.1 కోటి అంచనా వ్యయంతో చేపట్టనున్న నూతన తారు రోడ్డు నిర్మాణానికి ఆయన స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే **విజయరమణ రావు మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు:**భక్తుల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణంగతంలో తాను అమ్మవార్ల దర్శనానికి వచ్చిన సమయంలో స్థానిక ప్రజలు కోరిన విధంగా, ఇచ్చిన హామీ మేరకు కోటి రూపాయల నిధులను వెచ్చించి ఈ రోడ్డు పనులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ రహదారిని నిర్మిస్తున్నామని, రోడ్డుకు ఇరువైపులా ఉన్న రైతులు 33 ఫీట్ల వెడల్పు రోడ్డు నిర్మాణానికి సహకరించాలని కోరారు. అలాగే, రోడ్ల మన్నిక కోసం రైతులు ఎవరూ రోడ్లపై కేజ్ వీల్స్ నడపవద్దని విజ్ఞప్తి చేశారు.**రైతు సంక్షమం - సాగుపై సూచనలు:**రైతు బిడ్డగా రైతులకు మేలు చేయడమే తన ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పంటల మార్పిడి: రైతులు సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా పంట మార్పిడి పద్ధతులు పాటించాలని, లాభదాయకమైన ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలని సూచించారు.సేంద్రియ సాగు: రసాయన ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రియ ఎరువులను ప్రోత్సహించడం ద్వారా



భూసారాన్ని కాపాడుకోవాలన్నారు.అవగాహన సదస్సు: వచ్చే జూన్ నెలలో వ్యవసాయ శాస్త్రవేత్తలతో పెద్దపల్లిలో భారీ స్థాయిలో అవగాహన సదస్సు నిర్వహిస్తామని ప్రకటించారు.పర్యావరణం: పంట కోతల అనంతరం కొయ్యకాళ్లను కాల్చవద్దని, దీనివల్ల భూమిలోని పోషకాలు నశిస్తాయనిహెచ్చరించారు.కాలువలఆధునీకరణనియోజకవర్గం లోని సాగునీటి కాలువల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క, పిచ్చి మొక్కలను ఉపాధి హామీ పథకం ద్వారా తొలగించి, చివరి ఆయకట్టు రైతు వరకు నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్వప్న కాలనీలో 35 లక్షల సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన

## ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్ జనవరి 4 (ప్రజాజ్యోతి):** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని స్వప్న కాలనీలో ప్రజల సౌకర్యార్థం రూ.35 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వప్న కాలనీ ప్రజల దీర్ఘకాలిక అవసరాలను గుర్తించి 12వ వార్డు సీసీ రోడ్డు నిర్మాణంతో కాలనీలో రాకపోకలు సులభమవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల అవసరాలే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, గాజుల రాజమల్లు, బిరుదు కృష్ణ, మాజీ కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య



చింతల రాజు, పల్ల సురేష్, వేగోళం అబ్బయ్య గౌడ్. దున్నపోతుల మధు, రైస్ మిల్లుల వ్యాపారవేత్తలు నగునూరి అశోక్ కుమార్, మాదూరి ప్రసాద్, ఐతు రమేష్, అమిరిశెట్టి రాజలింగం, అమిరిశెట్టి తిరుపతి, ఉస్నేం గణేష్, గరిగె శ్రీనివాస్, సోమల శ్రీనివాస్ రెడ్డి, నన్ను, గజబీన్ కార్ శ్రీనివాస్, హైదర్, ఆవుల శివకృష్ణ, మోబిన్, వహీం తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రోరల్ జాబితా పై వచ్చే అభ్యంతరాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలి

## నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్ బ్యూరో, జనవరి 4( ప్రజాజ్యోతి):** నగరపాలక సంస్థ పరిదిలోని 66 డివిజన్ల ముసాయిదా ఎలక్ట్రోరల్ జాబితా పై వచ్చే అభ్యంతరాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో టౌన్ ప్లానింగ్




అధికారులతో మాట్లాడుతూ.... ప్రచురించిన ఎలక్ట్రోరల్ జాబితా పై వచ్చే అభ్యంతరాలను పూర్తి స్థాయిలో పరిశీలించివలాంటి లోటు పాట్లు జరగకుండా డివిజన్, పోలింగ్ బూత్ ప్రకారం మ్యాపింగ్ చేయాలన్నారు. జాబితాను డివిజన్ అధికారులు, వార్డు ఆఫీసర్లతో సమావేశం జరిగింది. ఈ సమావేశం లో అభ్యంతరాల పరిశీలన, వార్డుల వారిగా ఓటర్ల మ్యాపింగ్ పై చర్చించారు. పలు సూచనలు చేస్తూఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఓటర్ల ప్రకారం ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలనిసరైన పద్దతిలో ఓటర్ జాబితాను తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశం లో అధికారులు పాల్గొన్నారు.


# నేడు సుల్తానాబాద్‌లో విద్యుత్ అంతరాయం

**సుల్తానాబాద్ జనవరి 4 (ప్రజాజ్యోతి):** సుల్తానాబాద్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా నుంచి గట్టెపెల్లి రోడ్డు వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులలో భాగంగా కొత్త విద్యుత్ పోల్స్, లైన్ల ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని విద్యుత్ శాఖ ఏఈ కె. కిషోర్ తెలిపారు. ఈ పనుల కారణంగా నేడుగాంధీనగర్, కోర్టు ఏరియా, సివిల్ హాస్పిటల్ ఏరియా, మసీదు ఏరియాలలోవిద్యుత్ సరఫరాలోతాత్కాలికఅంతరాయంకలుగుతుందనిపేర్కొన్నారు. అందువల్ల ఆయా ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ కిషోర్ విజ్ఞప్తి చేశారు.

# కేంద్రం నిధులతో పంచాయతీ అభివృద్ధి

## గ్రామాల అభివృద్ధికి పలు సూచనలు

## ఎమ్మెల్సీ మల్క కొమరయ్య





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 04 (ప్రజా జ్యోతి ):**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధులతో గ్రామ పంచాయతీల అభివృద్ధి జరుగుతుందని, పీఎం కిసాన్, పీఎంఏవై, గ్రామీణ ఉపాధి హామీ, వృద్ధులు/వికలాంగుల పెన్షన్, నైపుణ్యాభివృద్ధి వంటి పథకాలు పంచాయతీలకు ఉపయోగపడతాయని ఎంఎల్సీ మల్క కొమరయ్య తెలిపారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన స్థానిక నేతలతో కలసి గ్రామాల అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, యువత క్రియాశీలకతపై సుదీర్ఘంగా చర్చ చేశారు. మల్క కొమరయ్య, కేంద్ర పథకాల ద్వారా ప్రజలకు నేరుగా లాభం కలిగేలా పకడ్బందీగా కృషి చేయాలని, యువతకు అన్ని రకాలుగా అవకాశాలను కల్పించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మల్క యశస్వీ సర్పంచ్‌లకు గ్రామ సమస్యలు, యువత సమస్యలను తెలుసుకుని, స్థానిక అభివృద్ధికి అండగా ఉండనుండి హామీ ఇచ్చారు.

# యూరియా సరఫరాకు యాప్ వద్దు

## రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

**కరీంనగర్ టౌన్, జనవరి 4( ప్రజాజ్యోతి):**యూరియా సరఫరా యాప్ ద్వారా కాకుండా గ్రామాల వారీగా సరఫరా చేయాలని, రబీ సీజన్ కు గాను ఎకరాకు 7500 రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతుల అకౌంట్లో జమ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైతుకు ఒక బస్తా




యూరియా కాకుండా రబీ సీజన్ సాగు విస్తీర్ణం ఆధారంగా యూరియా బస్తాలు అందించాలన్నారు. యూరియా బ్లాక్ మార్కెట్ అరికట్టి అవసరం లేని ఎరువులు అంటగట్టే పద్ధతిని నిరోధించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీలో కోత విధించి యూరియా సరఫరా తగ్గించే ప్రయత్నం చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు రైతులకు మరింత ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. యూరియా కోసం రైతులు గ్రోమోర్ సెంటర్లు, సొసైటీల కార్యాలయాల వద్ద క్యూ లైన్ లో నిలబడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సాగు విస్తీర్ణం ఆధారంగా కూపన్లు జారీ చేసి సరఫరా చేయాలని కోరారు. రైతులకు అవసరం లేని ఎరువులు ఇతరత్రా మందులు బలవంతంగా అంటగడుతున్నారన్నారు. బ్లాక్ మార్కెట్లో విక్రయించడంతో రైతులు అధిక ధరలకు కొనుగోలు చేస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారని బ్లాక్ మార్కెట్ ను అరికట్టి అధిక ధరలను నియంత్రించాలని కోరారు. అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# కువైట్లో గల్ఫ్ కార్మికుడు మృతి

## కనగర్తి లో విషాదం

కోనరావుపేట: జనవరి.04(ప్రజా జ్యోతి): ఉన్న ఊరిలో ఉపాధి లేక గల్ఫ్ బాట పట్టిన ఓ వలస జీవి గల్ఫ్ లోనే గుండెపోటుతో మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన మారుపాక నర్సయ్య (55) వలసజీవికువైట్లో గుండెపోటుతో మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం...గ్రామానికి చెందిన మారుపాక నర్సయ్య గత 15 సంవత్సరాలుగా ఉపాధినిమిత్తం కువైట్ వెళుతున్నాడు. కొంతకాలంగా కరీంనగర్ శివారులోని చింతకుంటలో నివాసం ఉండగాగత ఏడాది క్రితం ఇంటికి వచ్చిన నర్సయ్య మళ్లీ వెళ్లి ఇండియాకు వచ్చి పర్మినెంట్ చేసుకుని ఇంటివద్దనేఉండేందుకు సిద్ధమై మరికొద్ది రోజుల్లో ఇంటికి వచ్చే ప్రయత్నాలు చేస్తుండగా ఆదివారం మధ్యాహ్నాంగదిలోనే గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబసభ్యులకు సమాచారం అందింది. నర్సయ్యకుభార్య పద్మ, కూతురు భవానీ, కుమారుడు దత్తు ఉన్నారు.



# రెండు బైకులు ఢీకొట్టిన సంఘటనలో గాయాలు

ఎల్లారెడ్డిపేట జనవరి 4 (ప్రజా జ్యోతి ):ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ సత్య పీరీల దర్గా వద్ద కొండాపూర్ గ్రామానికి చెందిన గంగాధర్ కిరణ్ అతను అతివేగంగా అజాగ్రత్తగా తన ద్విచక్ర వాహనం బండిని ఎదురుగా వచ్చి అతికం దత్తాద్రిగౌడ్ ఇద్దరు పిల్లలతో కలిసి బండిపై వస్తూ ఉండగా వారిని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో ఎల్లారెడ్డిపేట ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు అతని భార్య అధికం మీనా ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు జరిపి కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.



# శాలివాహనుల ఆధ్వర్యంలో సర్పంచుల ఫోరం అధ్యక్షురాలికి సన్మానం

తిమ్మాపూర్ జనవరి 4( ప్రజాజ్యోతి ):కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు, మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్‌గౌడ్‌ను శాలివాహన కుమ్మరి సంఘం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. సర్పంచ్‌తోపాటు వార్డు సభ్యులు దరిపల్లి రమ్య శ్రీ ని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత మాట్లాడుతూ గ్రామంలో అన్నివర్గాలకు అండగా ఉంటామన్నారు. కుమ్మరుల సమస??యలు పరిష్కరిస్తామన్నారు. కుల వృత్తులను ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో శాలివాహన సంఘం అధ్యక్షుడు నాంపల్లి సమ్మయ్య, ఉపాధ్యక్షులు రాదరపు శ్రీనివాస్, దరిపల్లి కొమురయ్య, నాంపల్లి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



# ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

ఎల్లారెడ్డిపేట జనవరి 4 (ప్రజా జ్యోతి ):

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన విభూది రవీందర్ 37 సంవత్సరాలు తన ఇంట్లో అక్రమంగా రేషన్ బియ్యం కలిగి ఉన్నాడని సమాచారం మేరకు అతని ఇంటిలో కెళ్ళి తనిఖీ చేయగా దాదాపు 5 క్వింటాళ్ల బియ్యము విలువ 5000 రూపాయల వరకు ఉండునని వాటిని సీజ్ చేసి నిందితుని పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి నట్లు ఎల్లారెడ్డిపేట ఎస్సై తెలిపారు.



# సిపిఐ ది వందేళ్ల త్యాగాల చరిత్రనిజాంను తరిమికొట్టి లక్షల ఎకరాలు పేదలకు పంచిన పార్టీ సిపిఐ

## ఎర్రజెండా పార్టీల ఐక్యతే దేశానికి ప్రత్యామ్నాయం-,సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి



కరీంనగర్ బ్యూరో, జనవరి 4 (ప్రజాజ్యోతి): భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల ప్రస్థానంలో ప్రజాపోరాటాలు,ఉద్యమాలు, నిర్బంధాలు త్యాగాలతో కూడిన చరిత్ర అని, ప్రజల పక్షన నిలబడి కొట్లాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి అన్నారు. కరీంనగర్ లో ఆదివారం కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ శతవసంతాల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ర్యాలీ, బహిరంగ సభకు పల్లా వెంకట రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నగరంలోని సర్కస్ గ్రౌండ్ నుండి భారీ ర్యాలీ రెవెన్యూ గార్డెన్ వరకు సాగింది. అనంతరం రెవెన్యూ గార్డెన్ లోజిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సభలో వక్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26తో వందేళ్ళు పూర్తి చేసుకుందని, ఈ దేశంలో వందేళ్ళు పూర్తి చేసుకున్న ఏకైక రాజకీయ పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర ఎనలేనిదని కొనియాడారు. దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం మొదట పిలుపునిచ్చిన పార్టీ సిపిఐ అని వెంకట రెడ్డి గుర్తు చేశారు. దేశంలోని అన్ని రంగాల్లోని ప్రజలను ప్రజాసంఘాలను ఏర్పాటు చేసి స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములను చేసిందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు పార్టీ నాయకులు స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములైనారని, కానీ నేడు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ... ఆ పార్టీ నాయకులు అప్పుడు లేరని అన్నారు. ఆర్ ఎస్ఎస్ మాత్రం కమ్యూనిస్టు పార్టీ కంటే ఆరు నెలల ముందు ఆవిర్భవించిందని తెలిపారు. స్వాతంత్ర్య పోరాట అనంతరం తెలంగాణాలో రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం మొయినోద్దీన్ లాంటి కమ్యూనిస్టు పార్టీ నాయకులు తెలంగాణ సాయిధ పోరాటానికి పిలుపునిచ్చారని తెలిపారు. నిజాం కు వ్యతిరేకంగా పోరాడి ఈ ప్రాంతంలోని గ్రామాలను వెట్టి నుంచి విముక్తి చేసి లక్షల ఎకరాలు పంచిన చరిత్ర సిపిఐకుందని అన్నారు. ఆ పోరాటంలో వేల మంది కార్యకర్తల ప్రాణాలను త్యాగం చేసిన ఘనత కమ్యూనిస్టు పార్టీదన్నారు. సాయిధ పోరాటానికి వణికి పోయిన పెత్తందారులు, భూస్వాములు,నిజాం తెలంగాణ ప్రాంతాన్ని భారత దేశంలో విలీనం చేశాడని అన్నారు.కమ్యూనిస్టు పార్టీ నుంచి గెలిచిన ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజా ప్రయోజనాలు, ప్రజా సమస్యల పరిష్కారం ఎంతగానో క్రుషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయీకరణ,రాజభరణాల రద్దు వంటి కార్యక్రమాలు సిపిఐ పోరాటాల ఫలితంగానేమ అమలయ్యాయన్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు దారదత్తం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగంలోని బ్యాంకులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం కొనసాగుతుందన్నారు. కమ్యూనిస్టుల సూచనతో ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకాన్ని ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నీరుగార్చేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఉపాధి చట్టంలో సవరణలు చేసి రాష్ట్రాలపై భారాన్ని మోపుతుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని యధాతదంగా కొనసాగించాలని వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. అనంతరం చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ లో కమ్యూనిస్టు పార్టీ పాత్ర గొప్పదని అన్నారు. తెలంగాణ సాయిధ పోరాటంలో పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర... 3500 గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర.. 4500 మంది ప్రాణాలను త్యాగం చేసిన చరిత్ర ఏ పార్టీకి లేదన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కరీంనగర్ కు ప్రత్యేక స్థానముందన్నారు. అనభేరి ప్రభాకర్ రావు లాంటి వాళ్లు పేదల పక్షన కొట్లాడి తన ప్రాణాలను ఫణంగా పెట్టి అమరుడైనారని గుర్తు చేశారు. ఎర్ర జెండా పార్టీలన్నీ ఏకమైతేనే దేశంలో ప్రత్యామ్నాయం కాగలమన్నారు. కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల సందర్భంగా కమ్యూనిస్టులు, ప్రజాస్వామిక వాదులు ఏకం కావాలని కోరారు. అప్పుడు ఈ దేశంలో మార్పు తప్పకుండా వస్తుందన్నారు. నరేంద్రమోడి అధికారంలో వచ్చాక రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేశారు. కమ్యూనిస్టు సిద్దాంతం అజేయమైందని, సమసమాజస్థాపన కోసం.. దోపిడి రహిత సమాజం కోసం పార్టీ శ్రేణులు క్రుషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే పరిషత్, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ సంఖ్యలో గెలిపించుకోవాలని కోరారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సమాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణ శంకర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కార్యదర్శి సదానందం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహా, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అందె స్వామి, పొన్నగంటి కేదారి, శంకర్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్రెడ్డి, కోయడ సృజన్ కుమార్, బోయిని అశోక్ న్యాలపట్ల రాజు, నాగెల్లి లక్ష్మారెడ్డి, గూడెం లక్ష్మ, బత్తుల బాబు, బోయిన తిరుపతి,పిట్టల సమ్మయ్య, కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, బండ రాజిరెడ్డి, గోవిందుల రవి, కొట్ట అంజలి, ఉమ్మెత్తల రవీందర్ రెడ్డి, కళ్యాణ్, చో క్కల శ్రీశైలం,గజ్జలయ్య, మౌలానా, మచ్చ రమేష్, బ్రాహ్మణపల్లి యుగంధర్, రామారావు వెంకటేష్, సుజాత,లక్ష్మ మమత, బిర్లా రమ, స్వాతి, పైడిపల్లి వెంకటేష్, బోయిని పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి వైద్య సాయం 4 లక్షల ఎల్ ఓ సి అందజేత

చిగురుమామిడి జనవరి 4,(ప్రజా జ్యోతి): చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన చెరుకు వంశీ (18) అనే యువకుడు గత కొంతకాలంగా మూత్ర పిండాల వ్యాధితో బాధ పడుతున్నాడు. రెండు కిడ్నీలు పూర్తిగా పని చేయక పోవడం వల్ల కిడ్నీ మార్పిడి చేయాల్సిన అవసరం ఉంది. తన తల్లి కిడ్నీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న ఆపరేషన్ కు డబ్బులు ఇబ్బందిగా ఉండడంతో ప్రభుత్వ సహాయం కోసం స్థానిక కాంగ్రెస్ నాయకులను కలిశారు. స్థానిక నాయకులు చొరవ చూపి రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారిని సంప్రంచారు. గౌరవ మంత్రి వర్యల సహకారంతో బాధిత కుటుంబానికి వైద్య చికిత్స కోసం 4లక్షల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయించి మంజూరు పత్రాన్ని అందజేశారు. నాలుగు లక్షల ఎల్ఓసి అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ చెరుకు రాజు మరియు వారి కుటుంబ సభ్యులు మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏఎంసీ చైర్మన్ కంది



తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిటమల్ల రవీందర్ తో పాటు బుర్ర శ్రీనివాస్ గౌడ్, పోతర్ల శివాంజనేయులు, సిరవేణి సంపత్, గుజ్జుల రాజు, పెనుకుల సంపత్,బెజ్జంకి జాక్స్ కుమార్, కక్కేర్ల సంపత్ గౌడ్, ముద్రవేణి కుమార్, పొగాకుల శ్రీకాంత్, కాశవేణి ఓదెలు, చకిలం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం

**-ప్రభుత్వ మద్దతుతో ఆసక్తి చూపుతున్న రైతులు-ప్రకృతి విపత్తులు, వన్యప్రాణుల ఇబ్బందులు ఉండవు**

**-మొక్కల సక్రమ నిర్వహణతో ముప్పై ఐదు ఏండ్లపాటు ఆదాయం-అంతర పంటల సాగుకు అనుకూలం**





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి – 04 (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెరుగుతున్నది. ప్రభుత్వ మద్దతుతో పంట వేసేందుకు రైతాంగం ఆసక్తి చూపుతున్నది. అంతర పంటల సాగుకు ఎంతో అనుకూలంగా ఉంటుంది. మొక్కల సక్రమ నిర్వహణతో ముప్పై ఐదుపాటు ఆదాయం పొందే అవకాశం ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి విపత్తులు, వన్యప్రాణుల ఇబ్బందులు లేకపోవడం రైతులకు కలిసి వస్తుంది. నాలుగో ఏడాది నుంచి ప్రతి నెలా పంట దిగుబడి.. రాబడి చేతికి అందుతుంది. అత్యధిక దిగుబడిని ఇచ్చే నూనె గింజల పంటలో ఆయిల్ పామ్ పంట కూడా ఒకటి. దేశంలో వంటలో ఉపయోగించే నూనెలో పామ్ ఆయిల్ వినియోగం ఎక్కువగానే ఉంటుంది. ఇంతగా డిమాండ్ ఉన్నా మన దేశంలో ఈ పంట సాగు బాగా తక్కువ స్థాయిలో ఉంది. దీంతో మలేషియా, ఇండోనేషియా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. దేశం ముడి చమురు (పెట్రోల్, డీజిల్) తర్వాత ఎక్కువగా పామ్ ఆయిల్ (ఆయిల్ పామ్ చెట్ల నుంచి వచ్చిన గెలలతో తీసిన ఆయిల్)ని దిగుమతి చేసుకుంటుంది. **ఏ కాలమైనా ఇబ్బందులు లేవు..** ఇంత డిమాండ్ ఉన్న పంట కాబట్టే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పంట మీద ఎక్కువగా శ్రద్ధ చూపించి రైతులకు తోడ్పాటుగా మొక్కలు, డ్రిప్ మీద సబ్సిడీపై అందిస్తున్నాయి. ఆయిల్ పామ్ పంట సాగు నిర్వహణ చాలా సులువు. ఉద్యానవన శాఖా అధికారుల సలహాలు, సూచనలతో సాగు చేస్తే మంచి దిగుబడి, ఆదాయం పొందే అవకాశం ఉంది. మిగితా పంటల సాగు పోలిస్తే కూలీల అవసరం ఎక్కువ ఉండదు. కుటుంబ సభ్యులు సాగు పనులు చేసుకోవచ్చు. చీడ, పీడల, కోతులు, ఇతర అటవీ జంతువుల బెడద ఉండదు. ప్రకృతి విపత్తులు అయిన వర్షాలు, వడగండ్ల వాన, తూఫాన్ ఇలాంటి వాటితో మిగితా అన్ని పంటలకు ఎంతో నష్టం వాటిల్లుతుంది. ఏ కాలమైనా ఆయిల్ పామ్ సాగులో ఇబ్బందులు లేవు. ఎలాంటి ప్రకృతి విపత్తులు అయినా పంటకు నష్టం వాటిల్లదు. **నాలుగు ఏండ్లపాటు సబ్సిడీ..** జిల్లాలో భూములు ఉన్న రైతులు అర్హులు. ఎకరం నుంచి ఎన్ని ఎకరాల్లో అయినా సాగు చేసే వారికి సబ్సిడీ అందుతుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు డ్రిప్ పరికరాలకు 100 శాతం సబ్సిడీ, చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీ, ఓసీలకు చెందిన రైతులకు 80 శాతం సబ్సిడీ అందజేయనున్నారు. ఎకరం విస్తీర్ణంలో 50 మొక్కలు నాటుతారు. జిల్లాలోనే ఆయిల్ పామ్ నర్సరీ అందుబాటులో ఉంది. ఒక్కో మొక్క విలువ మార్కెట్లో రూ. 213 ఉండగా, రైతులందరికీ 90 శాతం సబ్సిడీ వర్తింపజేస్తూ కేవలం రూ. 20కే అందజేస్తారు. మొక్కలు, డ్రిప్, ఇతర సహాయం అన్ని కలిపి ఎకరానికి ప్రభుత్వం రూ. 52 వేల వరకు సబ్సిడీ నాలుగు ఏండ్లపాటు అందజేస్తుంది. డ్రిప్ సబ్సిడీ 12.5 ఎకరాలకు వస్తుంది. ఆయిల్ పామ్ సాగు మొదలు పెట్టిన 4వ సంవత్సరం నుంచి దిగుబడి వస్తుంది. 4-6 వ సంవత్సరం వరకు 5 నుంచి 7 టన్నులు దిగుబడి వస్తుంది. 7వ సంవత్సరం నుంచి 10-15 టన్నులు దిగుబడి వస్తుంది. అలా దాదాపు 35 ఏండ్లపాటు ఆదాయం పొందే మార్గం ఉంది. నాలుగో ఏడాది నుంచి పంట దిగుబడి మొదలు అయి.. ప్రతినెలా పంట దిగుబడి.. ఆదాయం నిరంతరం వస్తుంది. అలాగే మొదటి నాలుగు ఏండ్లపాటు అంతర పంటగా కూరగాయలు, పసుపు, పూల మొక్కలు, ఆయిల్ పామ్ ఐదో సంవత్సరం నుంచి కంది, కోకోవా ఇతర పంటలు సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చు. **194 మంది రైతులు.. 500 ఎకరాలు..** జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలోని 194 మంది రైతులు 500 ఎకరాల్లో సాగు చేసేందుకు ముందుకు వచ్చారు. దానికి సంబంధించి డీడీలు సైతం చెల్లించారు. మిగితా రైతులు ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో మొత్తం ఇప్పటిదాకా 2,393 ఎకరాలకు పైగా సాగులో ఉంది. **టన్నుకు రూ. 19,700 ధర:** బోయినపల్లి, ఇల్లంతకుంట, కోనరావుపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, సిరిసిల్ల, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, వేములవాడ, తంగళ్లపల్లి మండలాల్లో 62 మంది రైతులు ఆయిల్ పామ్ వేయగా, గత ఆరు నెలల్లో 130 టన్నుల వరకు దిగుబడి వచ్చింది. ఇప్పటిదాకా కోసి, పరిశ్రమకు తరలించారు. ఒక్కో టన్నుకు 19,700 ధర లభించింది. కంపెనీ వారే వచ్చి ఆయిల్ పామ్ ఉత్పత్తులు సేకరిస్తారు. వారం రోజుల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయి. **జిల్లాకు దగ్గరలోనే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ..** ఖచ్చితమైన మార్కెటింగ్ ఉన్న పంట, దళారీలు ఉండరు. రైతులు ఆయిల్‌పామ్ పంట సాగు పై దృష్టి సారించి ఆర్థికంగా అభివృద్ధి పొందాలి. అలాగే ఆయిల్ పామ్ ఫాక్టరీ కూడా రాజన్న సిరిసిల్ల జిల్లాకు దగ్గరలోనే ఉన్న సిద్ధిపేట జిల్లాలోని నర్మెట్ట గ్రామంలో ఆయిల్ పామ్ కంపెనీ ఉంది. పంట సాగు చేసిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కంపెనీ వారే వచ్చి ఆయిల్ పామ్ గెలలు సేకరిస్తారు. **ఆసక్తి ఉన్న రైతులు వీరిని సంప్రదించాలి:** ఆసక్తి ఉన్న రైతులు తమ సమీపంలోని ఉద్యానవన శాఖ అధికారులు వీ గోవర్ధన్, ఉద్యాన అధికారి (సిరిసిల్ల డివిజన్) -89777 14049, సీ హెచ్ లోకేష్, ఉద్యాన అధికారి (వేములవాడ డివిజన్) 89777 14048, వ్యవసాయ విస్తీర్ణ అధికారి లేదా ఆయిల్ పామ్ కంపెనీ సిబ్బందిని సంప్రదించాలి. ఐదు ఎకరాల్లో వేసిన. **- లకావత్ రాములు, వీర్నపల్లి మండలం** ఆయిల్ పామ్ సాగు గురించి అధికారులు చెబితే ఐదు ఎకరాల్లో వేసిన. సాగులో ఎలాంటి ఇబ్బందులు లేవు. నిర్వహణ సులువు. చీడ పీడల బాధ లేదు. అధికారుల సూచనల మేరకు సాగు చేసాను. మంచి దిగుబడి వచ్చింది. ప్రతి నెలా ఆదాయం. **- తాట్ల లక్ష్మనర్సయ్య, ఓబులాపూర్, ఇల్లంతకుంట మండలం** నేను నాలుగు ఎకరాల్లో పంట సాగు చేసాను. యాజమాన్య పద్ధతులు పాటించాను. మూడు కోతల్లో కలిపి మూడువేల కిలోల వరకు వరకు దిగుబడి వచ్చింది. నాలుగో సంవత్సరం నుంచి ప్రతి నెలా ఆదాయం వస్తుంది. ప్రభుత్వ సహాయాన్ని వినియోగించుకోవాలి **- గ రి వ ం అగ్రవాల్, ఇంచార్జి కలెక్టర్, రాజన్న సిరిసిల్ల** ఆయిల్ పామ్ సాగుతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుంది. అందరూ వేసే పంటలు కాకుండా దీనిని వేస్తే నాలుగో సంవత్సరం నుంచి 35 ఏండ్లపాటు ఆదాయం వస్తుంది. ప్రభుత్వ సబ్సిడీలు సద్వినియోగం చేసుకొని, యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి పొందాలి. ఆర్థికంగా లాభం పొందాలి.

# మేదరి మహేంద్ర కుల ప్రతినిధులకు సన్మానం

**కోరుట్ల, జనవరి 04 ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర మేదరి మహేంద్ర కులానికి చెందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు మరియు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి కోరుట్ల పట్టణంలోని కావేరి గార్డెన్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా గెలుపొందిన 10 మంది సర్పంచులు, 50 మంది వార్డు మెంబర్లకు శాలువాలు కప్పి మెమొరెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా మేదరి కులాన్ని ఎస్సీ/ఎస్టీ జాబితాలో చేర్చాలని, వెదురు సబ్సిడీని పునరుద్ధరించాలని సంఘ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

# ఘనంగా మల్లన్న జాతర



**కథలాపూర్, జనవరి 4(ప్రజాజ్యోతి):** మండలంలోని తాండ్రియాలలో శ్రీమల్లికార్జున స్వామి జాతర ఉత్సవం ఘనంగా జరిగింది. కోరిన వారి కోర్కెలు తీర్చే కోర మీసాల మల్లికార్జున స్వామి జాతర ఉత్సవంలో కీలక ఘట్టమైన మల్లన్న కల్యాణ వేడుక ఆదివారం ఉదఅబశ్రీశ్రీయం అత్యంత ఘనంగా జరిగింది. ఉదయం నుంచే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లన్న శరణు శరణు అంటూ జయ జయ ధ్వానాలతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో మర్మోగింది. కన్నుల పండువగా జరిగిన మల్లన్న కళ్యాణాన్ని కన్నులపండువగా భక్తులు తిలకించారు. శివ శక్తులు శివాలెత్తి పోయారు. ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో సంప్రదాయ బద్ధంగా మల్లన్న కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మేడలమ్మ, కేతమాంబలను మల్లన్న పెళ్లాడారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలు మల్లన్న కల్యాణం, అగ్గి గుండాలతో జాతర ఉత్సవాలు ప్రతి ఏటా జనవరిలో ఆనవాయితీగా వస్తున్నది. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం స్వామివారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారిని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి జంగ శివాని రంజిత్, ఉప సర్పంచి జనార్దన్ రెడ్డి, ఆచార సంఘం సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే భారీ జరిమానాలు

**- కమీషనర్ రవీందర్ హెచ్చరిక**





**కోరుట్ల, జనవరి 04 ప్రజాజ్యోతి:** కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ ఆదేశాల మేరకు పట్టణంలోని కిరాణా దుకాణాలు, టిఫిన్ సెంటర్లు, చికెన్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తున్న దుకాణదారుల నుంచి నిషేధిత ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకుని మొత్తం రూ. 5,000/- జరిమానాలు విధించారు. బట్ట సంచుల వినియోగంపై అవగాహన తనిఖీల సందర్భంగా వ్యాపారులకు బట్ట సంచులు వినియోగించాల్సిన అవసరంపై మున్సిపల్ అధికారులు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి వ్యాపారి బాధ్యత వహించాలని సూచించారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేయని దుకాణదారులకు వెంటనే లైసెన్సులు రెన్యువల్ చేయించి రూ. 4,128/- ఫీజు వసూలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిషేధించాల్సిందేనని, లేనిపక్షంలో భారీ జరిమానాలతో పాటు దుకాణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే లైసెన్స్ తీసుకోవాలని స్పష్టం చేశారు. చెత్త వేరు చేసి అందించాలి వ్యాపార కార్యకలాపాల ద్వారా వెలువడే చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. అలా చేయని వారిపై ఎస్డబ్ల్యూఎం-2019 చట్టం ప్రకారం జరిమానా విధిస్తామని తెలిపారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, అశోక్,లు రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, జవాన్లు రమేష్, రాజేష్, చంద్రప్రకాష్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన కొత్తపల్లి శ్రీనివాస్ ను సన్మానిస్తున్న. వేములవాడ కెమిస్ట్ అసోసియేషన్ సభ్యులు

**వేములవాడ, జనవరి 4: ప్రజ జ్యోతి.**
రాజన్న సిరిసిల్ల జిల్లాఅధ్యక్షుడిగా ఉన్న కొత్తపల్లి శ్రీనివాస్ ఇటీవల జరిగిన రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వేములవాడ కెమిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ రాజన్న సిరిసిల్లజిల్లానుండిరాష్ట్రఅధ్యక్షుడిగా బాధ్యతలుకొనసాగిస్తున్నజిల్లాకెమిస్టసమస్యలపట్లఎప్పటికప్పుడుత నుఅంకితభావంతో పనిచేసే అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ అధ్యక్షుడు,జిల్లాకోశాధికారి రైకన్నపేట శ్రీనివాస్, కెమిస్ట్ లు నగుబోతు రమేష్, బోడ్ల అజయ్, సరిపెల్లి మల్లేశం, చీకటిమల్ల శ్రీనివాస్, కొండసాని



రాజేష్, గంప రాజేందర్, ప్రశాంత్, రవి, బుచ్చిరెడ్డి, హింగే శ్రీనివాస్, అల్లాడి శ్రీనివాస్ , లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# నూర్ భాషా సంఘం ఆధ్వర్యంలో నూతన సర్పంచులకు ఘన సన్మానం

**- దూదేకుల సంఘం భవనంలో నిర్వహించిన సత్కార కార్యక్రమం**



**కోరుట్ల,జనవరి 04 ప్రజాజ్యోతి:**
కోరుట్ల నూర్ భాషా సంఘం ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన నూర్ భాషా కుల సర్పంచులను ఘనంగా సన్మానించారు. కోరుట్ల పట్టణంలోని దూదేకుల సంఘం స్వంత భవనంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న మెట్పల్లి గ్రామ సర్పంచ్ ఎండి రహీం, దూలూరు గ్రామ సర్పంచ్ ఎండి అజీమ్, నమిలికొండ గ్రామ సర్పంచ్ ఎండి షాబుద్దీన్‌లను సంఘం ప్రతినిధులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నూర్ భాషా సంఘం అధ్యక్షులు రాజ్ మహమ్మద్, ఉపాధ్యక్షులు మౌలానా, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ఉస్మాన్, క్యాషియర్ యాసీన్ లు మాట్లాడుతూ నూర్ భాషా కులానికి చెందిన వారు ప్రజాప్రతినిధులుగా ఎదగడం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ సమాజాభివృద్ధికి మరింతగా కృషి చేయాలని సూచించారు. అలాగే నూతనంగా ఎన్నికైన సర్పంచులు మాట్లాడుతూ తమ విజయం వ్యక్తిగత ఘనత కాదని, గ్రామ ప్రజలు కుటుంబ సభ్యుల్లా కలిసి మద్దతుగా నిలిచిన ఫలితమేనని తెలిపారు. కుల, మత భేదాలు లేకుండా గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. దూదేకుల కుల అభివృద్ధికి, ముఖ్యంగా పిల్లల చదువుల అభివృద్ధికి తమ వంతు సహాయం ఎల్లవేళలా ఉంటుందని సర్పంచులు హామీ ఇచ్చారు. తమను గుర్తించి సన్మానించిన కోరుట్ల దూదేకుల సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం ఎన్టీపీసీ స్టేడియంలో టిఉ20 లీగ్ సందడి

**హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లీగ్‌కు హాజరైన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ**

**గ్రామీణ క్రీడాకారుల ప్రతిభే లక్ష్యం**






**ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి) జనవరి 4 :**
రామగుండం ఎన్టీపీసీ మహాత్మా గాంధీ స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కాకా వెంకట స్వామి మెమోరియల్ టిఉ20 లీగ్ పోటీలకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణకు ఎన్టీపీసీ ఈడీ చందన్ కుమార్ సమంత, అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. లీగ్‌లో నల్గొండ జిల్లాకు చెందిన శివుడు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకోగా, ఆ అవార్డును ఎంపీ వంశీకృష్ణ అందజేశారు. గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే మంత్రి వివేక్ వెంకటస్వామి లక్ష్యమని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 100కు పైగా టిఉ20 లీగ్ మ్యాచ్‌లు జరుగుతున్నాయని తెలిపారు. ఐపీఎల్ మ్యాచ్‌లకు ఏమాత్రం తీసిపోకుండా క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారని ప్రశంసించారు. టిఉ20 లీగ్ మ్యాచ్‌ల నిర్వహణకు సంపూర్ణ సహకారం అందించిన ఎన్టీపీసీ యాజమాన్యానికి నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ జెండా మోసినోల్లకే పార్టీ టిక్కెట్

**--కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల హక్కుల కోసం ఈ త్యాగానికైనా సిద్ధం.**

**--మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.**





**జగిత్యాల టౌన్, జనవరి 04,ప్రజాజ్యోతి:**జగిత్యాల పట్టణం లోని ఇందిరా భవన్ లో జగిత్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, డీ సీ సీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, ప్రత్యేక ఆహ్వానితులు వెంకట స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కార్యకర్తలే రథ సారథులు. 1987 నుండి 2019 మినహా జగిత్యాల మున్సిపల్ పై కాంగ్రెస్ జెండావేగురవేసినం కాంగ్రెస్ పార్టీ జగిత్యాల పట్టణంలో ఆధిపత్యం కొనసాగుతోంది. బీ ఆర్ ఎస్ పాలనలో ఐదేళ్ల మున్సిపల్ పాలనలో 16 మంది కమిషనర్లు మార్చిన బీ ఆర్ ఎస్ ఘనత. ఏసీబీ దాడులు, విజిలెన్స్ తనిఖీలు ఎనిమిది మంది అధికారులు జైలు పాలయ్యారు. బీ ఆర్ ఎస్ పాలనకు అద్దం పట్టింది. కాంగ్రెస్ పార్టీ పాలనలో ఆదర్శంగా నిలిచింది. నిత్యం త్రాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది. వై ఎస్ పాలనలో జగిత్యాలలో కేవలం 200 కే ఇంటింటికి నల్ల కనెక్షన్ ఇచ్చినాము. ఉమ్మడి రాష్ట్రంలో అంగడి చిట్టి లేని ఏకైక మున్సిపాలిటీ జగిత్యాల మున్సిపాలిటీ. వేలాదిమంది నిరుపేదలు ఆర్థిక భారం లేకుండా అంగడి చిట్టి రద్దు చేసినం. ఒక్కో చిరు వ్యాపారులకు ఒక్కొక్కరికి ఏడాదికి 10000 చొప్పున ఇరవై ఏళ్లుగా 2 లక్షల మేర ఆదా చేసినం. పాత బస్టాండ్, అంగడి బజార్,టౌన్ హాల్ గదులు నిర్మించి, ఏటా రెండు కోట్ల ఆదాయం సమకూర్చినం. దళితులకు సామూహిక భవనాల కోసం ఆత్మ గౌరవం నిలబెట్టేలా స్థలాలు కేటాయించినం. దగ్గులమ్మ గుడి ప్రత్యేక స్థలం కేటాయించి, అభివృద్ధికి తోడ్పడినం. గంగపుత్రుల కోసం కొత్త బస్టాండ్ వద్ద చేపల విక్రయ కేంద్రం ఏర్పాటు చేసినం. అన్నపూర్ణ చౌరస్తాలో కూడా చేపల విక్రయ కేంద్రం ఏర్పాటు చేసినం. బస్తీ దవాఖానాలు 20 ఏళ్ల క్రితం గాంధీ నగర్, ఖిల్లా గడ్డ, మిషన్ కాంపౌండ్ వద్ద అర్బన్ దవాఖాన ఏర్పాటు చేసినం. కటిక సోదరులకు చింతకుంట వద్ద స్లాటర్ హౌస్ ఏర్పాటు చేసినం. బీఆర్ ఎస్ పాలనలో పదేళ్లు నిద్ర పోయి. జేబు నింపుకున్నారు అభివృద్ధి అంటే నాయకుల జేబులు నింపేందుకు కాదు జగిత్యాల మున్సిపాలిటీపై గౌరీ శంకర్ కు మున్సిపల్ పవర్ ఆఫ్ అట్టర్నీ రాసి ఇచ్చారా అని అన్నారు.

# ప్రియుడి ఇంటి ముందు బైఠాయించిన ప్రియురాలు



**కొడిమ్యాల,జనవరి 04,(ప్రజాజ్యోతి):**ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు బైఠాయించి ఆందోళన చేపట్టిన ఘటన కొడిమ్యాల మండలంలో నాచుపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు గత ఎనిమిదేళ్లుగా ప్రేమించుకుంటున్న శృతిలయ మహేష్ ను పెళ్లి చేసుకోమన్నందుకు కులం పేరుతో దూషించాడని దీంతో చేసేదేం లేక అన్ని విధాలుగా వాడుకొని మోసం చేశాడని ప్రియుడు ఇంటి ముందు బైఠాయించి ఆందోళన చేపట్టింది. యువతి శృతిలయ కులం పేరుతో దూషించినందుకు ప్రేమించి మోసం చేసినందుకు ప్రియుడు మహేష్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు శృతిలయ బంధువులు కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా శృతిలయ మాట్లాడుతూ తల్లి గత నాలుగు సంవత్సరాల క్రితం మృతిచెందగా తండ్రి బ్రతుకుతెరువు నిమిత్తం ఎడారి దేశం వెళ్లాడని.. నన్ను 8 సంవత్సరాలుగా ప్రేమిస్తున్నానని వెంటపడి అన్ని విధాలుగా వాడుకున్నాడని పెళ్లి చేసుకోమంటే కులం పేరుతో దూషించాడని వాపోయింది. పెళ్లి చేసుకోమని పట్టుపట్టేసరికి ఫారిన్ పారిపోదామని అనుకుంటున్నాడని పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి వాడుకున్నాడని ఇప్పుడు కంటికి కనిపించకుండా పోయాడని దీంతో చేసేది ఏమీ లేక మహేష్ ఇంటి ముందు బైఠాయించి ఆందోళన చేపట్టడం జరిగిందని యువతి తెలియజేసింది.